Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 197 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 14 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## మిడిల్‌ఈస్ట్‌లో హింసకు స్వస్తి పలకండి : ఇరాన్ అధ్యక్షుడు మసొద్‌తో మోదీ




**ఇంటర్నెట్ డెస్క్:** ఇరాన్ – ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసొద్ పెజెష్కియాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఫోన్ చేశారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ తీవ్రత పెరగడం, యుద్ధంలో సామాన్య ప్రజలు, పౌరుల ఆస్తులు ధ్వంసం కావడంపై మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని నేపథ్యంలో పరిస్థితులు విపరీత పరిణామాల వైపు దారి తీస్తుండటంపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారాయన. 'ఇరాన్ ప్రెసిడెంట్ డాక్టర్ మసొద్ పెజెష్కియాన్‌తో ప్రాంతీయ పరిస్థితులపై చర్చించాను. అక్కడ ఉద్రిక్తతలు పెరగడం, పౌరుల ప్రాణనష్టం అలాగే పౌర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లడంపై ఆందోళన చెందాను. భారతీయ పౌరుల భద్రత, వస్తువులు, నిరంతర ఇంధన సరఫరా వంటివి భారత్ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయి. అంతేకాకుండా.. శాంతి, స్థిరత్వానికి దేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సమస్యల పరిష్కారం కోసం చర్చలు, దౌత్యపరమైన జోక్యం అవసరమన్నాను' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ఎన్నిక ఏదైనా మనమే గెలవాలి : సీఎం చంద్రబాబు




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటివరకూ జరిగిన అన్ని ఎన్నికల్లో మనమే గెలిచామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఎన్నిక ఏదైనా మనమే గెలవాలంటూ మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం నాడు రాజధాని అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు సారథ్యంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులకు ఆయన కీలక సూచనలతోపాటు దిశానిర్దేశం చేశారు. భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అందుకోసం ఏప్రిల్ 1వ తేదీ నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మే 15 నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని ఆదేశించారు. అందుకు రైతులను ముందస్తుగా సమాయత్తం చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వెలుగొండ ఫేజ్–1 ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామన్నారు. కృష్ణా నది కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలను పటిష్ట పరచాలని ఆదేశించారు. మార్చి 16వ తేదీన అన్ని జిల్లాల్లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం కోసం మంత్రి సవిత ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు సాగుతున్న వేళ.. ప్రజలు ఇబ్బంది పడకుండా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. ఈ కమిటీలో మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ ఉంటారన్నారు. గ్యాస్ లేని పక్షంలో ఇండక్షన్ స్టవ్‌లు కొంటున్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. వివిధ శాఖల్లో మంత్రులు, ఉన్నతాధికారులపై కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్ ఏప్రిల్ 2వ తేదీన ఇస్తానని సీఎం చెప్పుకొచ్చారు. ఈ నివేదిక ఆధారంగా 2026–2027 ఏడాదిలో పని తీరు మెరుగుపరచుకోవాల్సి ఉంటుందని మంత్రులకు సీఎం చంద్ర బాబు సూచించారు. ఈ నివేదికలో లక్ష్యాలు సాధించడం, ఫైల్స్ క్లియరెన్స్, కేంద్ర నిధులు వినియోగం, పథకాల అమలు వంటి అంశాలు రహస్య నివేదికలో ఉంటాయని ఆయన వివరించారు.

## పలాసలో తొలి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

**శ్రీకాకుళం, (రాజధాని వార్తలు):** జిల్లాలోని పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంట ర్‌లో నిర్వహించిన తొలి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సను విజయవం తంగా నిర్వహించారు. యువతి హేమశ్రీకి వైద్యులు కిడ్నీ రీ ప్లాంటేషన్ చేశారు. ఈ శస్త్ర చికిత్స పూర్తయిన తర్వాత హేమశ్రీతో పాటు ఆమె తండ్రిని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పరామర్శిం చారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ.. చాలా కాలంగా ఉద్దానాన్ని కిడ్నీ భూతం ఇబ్బంది పెడుతుందని తెలిపారు. అలాంటిది ఈ రోజు.. శుక్రవారం పలాసలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ విజయవంతం కావడంతో తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. మారుమూల ప్రాంతంలోని నిరుపేద యువతి కిడ్నీ సమస్యతో బాధపడుతుందని చెప్పారు. ఆమెకు ప్రముఖ వైద్యు లంతా వచ్చి ఈ శస్త్ర చికిత్స నిర్వహించారని చెప్పారు. ఉద్దానంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారిందరికి ఈ వైద్యులంతా ఒక నమ్మకాన్ని కలిగించారని పేర్కొన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు కూటమి ప్రభుత్వానికి




ఎమ్మెల్యే శిరీష కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పలాసలో కిడ్నీ ఆసుపత్రి ఏర్పా టుకు సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం చెప్పారన్నారు. 2018లో వచ్చిన తుపాన్ సమయంలో సీఎం చంద్రబాబు పలాసలోనే 18 రోజుల పాటు ఉన్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తుఫాన్ వచ్చిందని డొనేషన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వారికి ఇక్కడ కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారని ఎమ్మెల్యే గౌతు శిరీష వెల్లడించారు.

## కాకినాడ జిల్లాలో పెద్దపులి కలకలం.. శంఖవరం మండలంలో హై అలర్ట్!

**కాకినాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి పెద్దపులి సంచారం ప్రజల్లో భయాందోళన రేపుతోంది. ముఖ్యంగా గోదావరి జిల్లాల పరిసర ప్రాంతాల్లో పెద్దపులి కదలిక ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కాకినాడ జిల్లా శంఖవరం మండలంలో పెద్దపులి సంచరిస్తున్న విషయం తెలుసుకొని ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మండల పరిధిలోని గౌరవంపేట పంచాయతీ, రాజవరం – మాసంపల్లి గ్రామాల మధ్య ఉన్న సరుగుడు తోటల్లో పెద్దపులి కదలికలను గుర్తించడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం ఈ పెద్దపులి మెడలో జీపీఎస్ రెడియో కాలర్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీని సాయంతో పులి కదలికలను అటవీశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్న అధికారులు, పులిని సురక్షితంగా బంధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పెద్దపులి ఎటువైపు వెళ్తోంది? ఎక్కడ ఆగుతోంది? అనే అంశాలను గమనించడానికి డ్రోన్లను, అత్యాధునిక కెమెరా ట్రాప్‌లను రంగంలోకి దించారు. పెద్దపులి సంచరిస్తున్న మార్గాల్లో ఇప్పటికే ఇనుప ట్రాక్ కేజ్‌లను (బోన్లను) అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పులిని పట్టుకునేందుకు భారీ ఆపరేషన్ నిర్వహించే అవకాం ఉంది. రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. నాగార్జునసార్–శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి నిపుణులైన బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన అవకాశం ఉంది. అవసరమైతే పశు వైద్యుల పర్యవేక్షణలో ట్రాంక్విలైజర్ గన్‌తో మత్తు మందు ఇచ్చి పులిని అదుపులోకి తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. శంఖవరం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ముఖ్యంగా తోటల్లో పనులు చేసేవారు, పశువుల కాపరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు, ఒంటరిగా అటవీ ప్రాంతాలకు, తోటల్లోకి వెళ్లవద్దని హెచ్చరించారు.

## అమరావతిలో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణ పనులకు రూ.119.27 కోట్ల రూపాయలు మంజూరు

**అమరావతి, (రాజధాని వార్తలు):** తే. 13–03–2026 దీ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 1382వ (45వ) క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

1. హోం శాఖ:
ఏపిఎస్‌పిలోని 2, 3, 5, 6, 9, 11, 14, 16వ బెటాలియన్లలో పనిచేస్తున్న ప్రస్తుతం 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్లుగా స్థాయిని పెంచడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనికి అనుగుణంగా అదే సంఖ్యలో హెడ్ కానిస్టేబుల్ పోస్టులు నియంత్రించడం జరుగుతుంది. మొత్తం 393 పోస్టుల అప్‌గ్రేడేషన్ కోసం ప్రతిపాదనలు రాగా, ఆర్థిక శాఖ 300 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాత పద్ధతిలో ఒక ప్లాటూన్ కి కేవలం ఒకే ఒక్క ఏఆర్ఎస్ఐ ఉండేవారు. మిగతా సెక్షన్స్ అంతా హెడ్ కానిస్టేబుళ్ల ఆధీనంలో నడిచేవి. ఈ కొత్త మార్పుతో ఒక ప్లాటూన్‌కి ఏఆర్ఎస్ఐల సంఖ్య మూడుకు పెరుగుతుంది. దీనివల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు వచ్చినప్పుడు, వీఐపీల బందోబస్తులో, విపత్తుల సమయంలో కమాండ్ కంట్రోల్ మెరుగవ్వడమే కాకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవడం చాలా సులువవుతుంది

2. పరిశ్రమలు & వాణిజ్యం:
పారిశ్రామిక ప్రాజెక్టులు సరైన సమయంలో అమలు జరగడానికి, పారిశ్రామికవేత్తలు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల నుండి రుణ సహాయం సులభంగా పొందడానికి, రాష్ట్రంలో వ్యాపారం చేయడం మరింత సులువు చేయడానికి, పెట్టుబడులు వేగవంతం చేయడానికి మరియు ఉపాధి అవకాశాలు పెంచడానికి అవసరమైన చర్యలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ కేటాయించిన దాదాపు 75,000 ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22–A కింద 'నిషేధిత ఆస్తుల జాబితా' లోనే కొనసాగుతున్నాయి. దీనివల్ల ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తున్న వారు తమ ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోతున్నారు. అలాగే, అధికారికంగా భూ కొనుగోలు లేదా లీజు ఒప్పందాలు చేసుకోవడానికి వీలు పడకపోవడంతో పాటు, పరిశ్రమల నిర్మాణం పూర్తయ్యాక కూడా యాజమాన్య హక్కులపై అనిశ్చితి నెలకొంటోంది. ఈ సాంకేతిక ఇబ్బందుల వల్ల రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం బాగా ఆలస్యమై, పెట్టుబడులు రావడం, స్థానికులకు ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారింది. ఈ సమ స్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా, ఎలాంటి అభ్యంతరాలు లేని 66,157 ఎకరాల ఏపీఐఐసీ భూములను సెక్షన్ 22–A నిషేధిత జాబితా నుంచి తక్షణమే తొలగించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్మాణం పూర్తయిన తర్వాత మరో 3,803 ఎకరాలను కూడా షరతులతో ఈ జాబితా నుంచి తొలగించనున్నారు. వీటికి అదనంగా, సుమారు 51,603 ఎకరాల ప్రభుత్వ మరియు ఇతర భూములను నేరుగా ఏపీఐఐసీ పేరు మీదకు రెవెన్యూ రికార్డుల్లో మార్చేందుకు ఒకే సారి అనుమతి మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో పారిశ్రామికవేత్తలకు లైన్ క్లియర్ అవ్వడమే కాకుండా, బ్యాంకుల్లో లోన్లు తెచ్చుకుని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి వీలవుతుంది.




3. పరిశ్రమలు & వాణిజ్యం:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పేరిట ప్రతిపాదిత పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దాదాపు 3,500 మంది మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్లకు వారి తయారీ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందించనున్నారు. దీనికి రూ. 300 కోట్ల నిధులు కేటాయించారు. ఈ పథకం ద్వారా దాదాపు 17,000 మందికి ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 ఎంఎస్ఎంఈ పార్కుల్లో సొంతంగా తయారీ పరిశ్రమలు పెట్టాలనుకునే వారి కోసం ప్రత్యేకంగా దీన్ని డిజైన్ చేశారు. రాబోయే నాలుగేళ్ల పాటు ఇది అమల్లో ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులు, మహిళలు లాంటి ప్రత్యేక కేటగిరీల కింద వచ్చే వారికి ప్రాజెక్టు ఖర్చులో 25 నుంచి 35 శాతం వరకు మార్జిన్ మనీ సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. ఈ సబ్సిడీని నేరుగా కాకుండా మూడేళ్ల పాటు ఫిక్సుడ్ డిపాజిట్‌గా ఉంచి ఆ తర్వాత లోన్ అకౌంట్లో సర్దుబాటు చేస్తారు.

4. పురపాలక & పట్టణాభివృద్ధి:
అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రెటేరియట్ & HoD కార్యాలయాలు (జిఏడి టవర్, టవర్లు 3 & 4 మరియు టవర్లు 1 & 2)లో హై సైడ్ ఎలక్ట్రికల్, HVAC, ఫైర్ ప్రొటెక్షన్ సిస్టమ్, లిఫ్టులు, ఫైర్ అలారం & పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ మరియు ప్లంబింగ్ వర్కుల MEP పనులకు రూ. 2,316.88 కోట్ల మొత్తానికి రాష్ట్ర మంత్రి మండలి పరిపాలన ఆమోదం తెలిపింది. 2019లో ఆగిపోయిన ఈ సచివాలయ నిర్మాణ పనులు జూన్ 2024లో ఐఐటీ మద్రాస్ మరియు ఇతర నిపుణుల కమిటీ ఇచ్చిన సేఫ్టీ రిపోర్ట్‌తో మళ్లీ మొదలయ్యాయి. ఇప్పుడు టవర్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతుండటంతో, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫైర్ సేఫ్టీ, ఏసీలాంటి పనులన్నీ (MEP పనులు) త్వరగా పూర్తి చేయాల్సి ఉంది. వీటిని 2025–26 మార్కెట్ రేట్లకు అనుగుణంగా డిజైన్ చేసి డిజైన్ అండ్ బిల్డ్ పద్ధతిలో కాంట్రాక్టు ఇచ్చేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

5. పురపాలక & పట్టణాభివృద్ధి:
అమరావతిలోని నీరుకొండ (V)లో ఙూజ కాంట్రాక్ట్ పద్ధతిలో 'తెలుగు కల్చరల్ సెంటర్' నిర్మాణ పనులకు GST మరియు ఇతర నిబంధనలతో కలిపి రూ. 119.27 కోట్ల మొత్తానికి రాష్ట్ర మంత్రి మండలి పరిపాలన ఆమోదం తెలిపింది. ఐదెకరాల స్థలంలో నిర్మించబోయే ఈ కేంద్రంలో 2000 మంది కూర్చునే భారీ గ్రాండ్ ఆడిటోరియం, 1000 మందికి సరిపడా ఓపెన్ ఎయిర్ థియేటర్‌తో పాటు తెలుగు భాషా మ్యూజియం కూడా రాబోతున్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు కళలు, సాహిత్యం, సినిమా వైభవాన్ని చాటేలా దీన్ని ఒక అద్భుతమైన కల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. గ్రీన్ బిల్డింగ్ నిబంధనలకు అనుగుణంగా డిజైన్ చేసిన ఈ కేంద్రం ఏడాది పొడవునా పర్యాటకులను ఆకర్షిస్తుంది.

6. పురపాలక & పట్టణాభివృద్ధి:
CRDA ప్రాంతంలోని వివిధ సంస్థలకు భూమి కేటాయింపు సమీక్షకు సంబంధించిన మంత్రుల బృందం 24వ సమావేశం సిఫార్సులకు ఆమోదం తెలిపింది. అయితే, APIICకు సంబంధించిన భూమి కేటాయింపు ప్రతిపాదన మాత్రం దీని పరిధిలో లేదు. సీఆర్డీయే ప్రాంతంలో తాజాగా ఆమోదించిన భూకేటాయింపుల్లో సీబీఎస్ఈ రీజనల్ ఆఫీస్‌కు 0.8 ఎకరాలు, ఏపీ ఎస్ఐఆర్డీ అండ్ పీఆర్ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌కు సుమారు 5 ఎకరాలు ఇచ్చారు. అంతేకాకుండా గతంలో నిడమర్రులో కిమ్స్, ఆదిత్య విద్యాసంస్థలకు కార్పొరేట్ హాస్పిటల్స్ కోసం ఇచ్చిన భూముల కేటాయింపుల్లో కొన్ని మార్పులు చేస్తూనే, తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి రోడ్డు నిర్మాణంలో కోల్పోయిన స్థలానికి పరిహారంగా మరో 3 ఎకరాలు కేటాయించారు.

7. వ్యవసాయ & సహకార శాఖ:
ధాత్రి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అమలు నిమిత్తం గుర్తించిన ఎనిమిది జిల్లాల్లో FRA పట్టా హోల్డర్లకు 'Per Drop More Crop (PDMC)' పథకం కింద సేద్యపు నీటి సౌకర్యం కోసం డ్రిప్ ఇరిగేషన్‌పై 100% సబ్సిడీ, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌పై 90% సబ్సిడీ సాచురేషన్ మోడ్‌లో విస్తరించడానికి ఆమోదం తెలిపింది. అటవీ హక్కుల పట్టా ఉన్న వాళ్ళు ఎస్టీ వర్గానికి చెందిన వారే అయినప్పటికీ, గతంలో వాళ్లకు స్ప్రింక్లర్ల మీద కేవలం 50 శాతం మాత్రమే సబ్సిడీ వచ్చేది. గిరిజన ప్రాంతాల్లో, వర్షాధార భూముల్లో పంటలు పండించడానికి ఈ సబ్సిడీ సరిపోవడం లేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచడంతో, రాష్ట్ర వాటాతో కలిపి ఇకపై డ్రిప్ ఇరిగేషన్ పూర్తి ఉచితంగా (100%), అలాగే స్ప్రింక్లర్ సిస్టమ్ కోసం రైతులు కేవలం 10 శాతం డబ్బులు కడితే సరిపోయేలా (90% సబ్సిడీ) ఈ పథకాన్ని తీసుకొచ్చారు.

8. పర్యావరణం, అడవులు, సైన్స్ & టెక్నాలజీ:
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వాటర్ అమెండ్మెంట్ యాక్ట్, 2024ను అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండింటిలోనూ తీర్మానం ద్వారా ఆమోదించేందుకు ప్రతిపాదన పెట్టడానికి అనుమతి ఇచ్చింది. నీటి కాలుష్యానికి సంబంధించి పాత చట్టంలో చిన్నచిన్న తప్పులకు కూడా కఠినమైన జైలు శిక్షలు విధించే అవకాశం ఉండేది. కేంద్రం కొత్తగా చేసిన ఈ సవరణలో జైలు శిక్షలను తీసేసి వాటి స్థానంలో జరిమానాలను మాత్రమే చేర్చారు. ఈ కొత్త చట్టాన్ని మన రాష్ట్రం కూడా అధికారికంగా ఆమోదిస్తేనే కాలుష్యం ఎక్కువగా ఉన్న నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' కింద కేంద్రం నిధులు ఇస్తుంది. అలాగే పరిశ్రమలకు ఫీజుల భారం కూడా తగ్గుతుంది.

9.మహిళా శిశు అభివృద్ధి, వికలాంగుల సంక్షేమం & సీనియర్ సిటిజన్లు:
ఆంధ్రప్రదేశ్‌లో మిషన్ శక్తి కింద 'సఖి నివాస్ పథకం' (క్రెష్ సదుపాయంతో కూడిన వర్కింగ్

(మిగతా 8వ పేజీలో)

# ఈ ఏడాది బ్రాంజ్ కేటగిరిలో ముగ్గురు ఎంపిక





**అమరావతి, (రాజధాని వార్తలు):** విధి నిర్వహణలో విశిష్ట సేవలు, అత్యుత్తమ ప్రతిభకనబరిచినందుకుగాను పోలీసు సిబ్బందికి "డీజీపీ కమెండేషన్ డిస్క్- 2026"ను ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ ప్రకటించింది. పోలీసు శాఖలో అత్యున్నత ప్రతిభ, ధైర్యసాహసాలు, సర్వీసులో నిబద్ధత ప్రదర్శించిన వారికి ప్రతి సంవత్సరం గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ కేటగిరీలో ఈ అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ ఏడాది బ్రాంజ్ కేటగిరిలో ఇప్పటి వరకూ ముగ్గురు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. డీజీపీ ప్రధాన కార్యాలయంలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఈ అవార్డుకు ఎంపికైన వారికి "డీజీపీ కమెండేషన్ డిస్క్"లను ప్రధానం చేశారు. ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా ఈ నెల 7వ తారీఖున ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోగల పండిట్ నెహ్రూ బస్టాండ్ బయట ఉన్న ఓ ప్రైవేట్ హోటల్ డార్మిటరీలో రూమ్ నంబర్ 9ని తనిఖీ చేస్తుండగా... గదిలో అనుమానాస్పద కదలికలతో వ్యవహరిస్తున్న తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, రామన్నగూడెంకు చెందిన కనకం మురళిని ప్రశ్నిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌ను తోసివేసి.. సంచిలోంచి తుపాకీ తీసి కాల్చుడానికి యత్నించగా... సాంకేతికలోపంతో లాక్ ఓపెన్ కాకపోవడం వల్ల తుపాకీ ఫైర్ కాలేదు. ముద్దాయి తప్పించుకునే ప్రయత్నంలో జనాలను కాల్చివేస్తానంటూ బెదిరిస్తూ పారిపోతున్న ముద్దాయిని వెంబడించి, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా అత్యంత చాకచక్యంగా, ధైర్యసాహసాలతో అదుపులోకి తీసుకున్న ఎం.కృష్ణకుమార్, పీసీ-2223, సిటీ టాస్క్ ఫోర్స్ విజయవాడ...ఎం.వి. సారధి నాయక్, హెచ్ సీ-2381, కృష్ణలంక పోలీస్ స్టేషన్, విజయవాడ... పి.మనోహర్, హెచ్ సీ-95, ఈగల్ విభాగంలకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కమెండేషన్ డిస్క్‌లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, ముద్దాయిని అదుపులోకి తీసుకోవడంలో పోలీసులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, తెగువ అభినందనీయమని ప్రశంసించారు. విధి నిర్వహణలో పోలీసులు చూపిన నిబద్ధత, అప్రమత్తత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీజీపీ రాజీవ్ కుమార్ మీనా సీఐడీ విభాగాధిపతి రవిశంకర్ అయ్య న్నార్, అడిషనల్ డీజీ శాంతి భద్రతలు ఎన్. మధుసూదనరెడ్డి, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, విజయవాడ నగర కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు

## - జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం - ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్ట్ పెన్షన్ స్కీమ్ - వెటరన్ జర్నలిస్ట్‌లకు వారు కోరిన జిల్లాలో ఉచిత బస్ పాస్ సౌక్యం కల్పిస్తాం - జర్నలిస్ట్‌లకు త్వరలో శుభవార్త చెప్తాం - ఏపీఎంపీఏ నేతలతో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి



**అమరావతి, (రాజధాని వార్తలు):**జర్నలిస్ట్ మిత్రులకు ఉగాది పురస్కారాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ కొలుసు పార్థసారథి చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలో జర్నలిస్టుల సంక్షేమానికి పలు పథకాలను ప్రభుత్వం ప్రకటిస్తుందని కొలుసు పార్ధ సారధి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం మంత్రిని మీడియా సెంటర్‌లో కలసి జర్నలిస్టుల పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ త్వరలోనే తీపి కబురు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్‌తో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ వెటరన్ జర్నలిస్టులు దూర ప్రాంతాల నుంచి విజయవాడ వచ్చి రాష్ట్ర కార్యాలయంలో బస్ పాసులు తీసుకోవడం వల్ల సొంత జిల్లాల్లో బస్సు సౌకర్యం కల్పించడం లేదని, వారికి సొంత జిల్లాలోనే పాసులు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ వెటరన్ జర్నలిస్టులకు పనిచేసే చోటే బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో జర్నలిస్టుల సమస్యలపై చర్చించామని త్వరలోనే వారికి శుభవార్త చెబుతామని తెలిపారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం అవార్డుల పంపిణీతో పాటు ప్రమాద బీమా సౌకర్యం, 20 లక్షలకు హెల్త్ కార్డుల పరిమితి పెంచడంతో పాటు పలు జర్నలిస్ట్ సంక్షేమ కార్యక్రమాలపై త్వరలోనే ఇది విధానము ప్రకటిస్తామని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఏ.పి.ఏం.పి. ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్కా రాజేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, విజయవాడ నగర అధ్యక్షులు టి అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ జి శ్రీనివాసరావుతో పాటు పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధితో జగదేవి పేటకు చెందిన పేద మహిళకు ప్రాణభిక్ష

## - తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలికి రూ. 3.05 లక్షల ఎల్‌ఓసీ మంజూరు - సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిట వరం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వర ప్రసాదమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామానికి చెందిన వంగపూడి సుమతి ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఆమె వైద్యం కోసం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో ప్రభుత్వం రూ. 3.05 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేసింది. జగదేవిపేట గ్రామానికి చెందిన వంగపూడి రంగయ్య భార్య సుమతి తీవ్ర అనారోగ్యానికి గురై తిరుపతిలోని సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమించడంతో వైద్యులు అత్యవసరంగా ప్లాస్మా ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని సూచించారు. అత్యంత పేద కుటుంబం కావడంతో అంత ఖర్చు భరించలేక, బాధితురాలు భర్త రంగయ్య ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. బాధితురాలి పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెంటనే స్పందించారు. నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో మాట్లాడి పరిస్థితి తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 3లక్షల 05 వేల విలువైన ఎల్‌ఓసీ లెటర్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేసింది. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సుమతి భర్త రంగయ్యకు ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు. తన భార్య ప్రాణాలు కాపాడేందుకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి బాధితురాలి భర్త రంగయ్య కృతజ్ఞతలు తెలియ చేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జీవితాంతం రుణపడి ఉంటామని కన్నీటి పర్యంతమయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో నిరుపేదలకు ప్రాణభిక్ష పెడుతున్నారని ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలియజేశారు.

# మాజీ డీజీపీ హెచ్.జే. దొర మృతి పట్ల డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సంతాపం

**అమరావతి, (రాజధాని వార్తలు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ-1965 బ్యాచ్) భారత ప్రభుత్వ మాజీ విజిలెన్స్ కమిషనర్ హెచ్.జె.దొర మృతి పట్ల డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ఆయన అత్యంత నిబద్ధతతో, క్రమశిక్షణతో సేవలు అందించి విశిష్టమైన అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు.

పోలీసు వ్యవస్థ బలోపేతానికి, ప్రజల భద్రత కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. పోలీసు విభాగంలో క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలందించిన ఆయన, పోలీసు వ్యవస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. తన సర్వీసులో అనేక కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను పెంచడంలో ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. దివంగత డీజీపీ దొరతో తనకున్న అనుబంధాన్ని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో ఆయన నెలకొల్పిన సంప్రదాయాలు, తీసుకొచ్చిన పరిపా లనా సంస్కరణలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో కూడిన విధానాలు అమలు చేసి పోలీసు వ్యవస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. క్రమశిక్షణకు, నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన హెచ్.జె.దొర మరణం పోలీసు శాఖకు తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీ హెచ్.జె.దొర పోలీసు శాఖలో నెలకొల్పిన సంప్రదాయాలను పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ.. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. విలువలు, విశ్వసనీయత, నిజాయితీ, నిబద్ధలతో కూడిన ఆయన జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సందర్భంగా శ్లాఘించారు. మాజీ డీజీపీ హెచ్. జె.దొర మృతి పట్ల ఇతర పోలీసు ఉన్నతాధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ...దివంగత మాజీ డీజీపీ దొరతో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుని అంజలి ఘటిస్తూ... ఆయన స్మృతికి ఘన నివాళులు అర్పించారు.

# విశాఖపట్నం అభివృద్ధి నారా లోకేష్‌తోనే సాధ్యం

## - నారా లోకేష్ నాయకత్వంలో విశాఖపట్నం వరల్డ్ క్లాసు సిటీగా అభివృద్ధి చెందుతుంది



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో పర్యటిం చిన నారా లోకేష్ విశాఖ అభివృద్ధి కొరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మధ్యకాలంలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నం తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ కే చెందుతుంది.

ఇటీవల కాలంలో విశాఖలో జీఎంఆర్, మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్టును ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ మధ్యనే కాగ్నిజెంట్ కంపెనీకి శంకుస్థాపన చేసిన చంద్రబాబు లోకేష్. ఈరోజు విశాఖపట్నంలో మంత్రి లోకేష్‌ని కలిసి కృతజ్ఞతాభినందనలు తెలియజేసిన ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ యాత. ఉత్తరాంధ్రలో 16 వేల కోట్లతో సిఫి డేటా సెంటర్‌ను ప్రారంభిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం, ఇదేవిధంగా గూగుల్ డేటా సెంటర్ 87,500 కోట్లతో మరియు టిసిఎస్ లక్ష కోట్లతో టి సి ఎస్ డేటా సెంటర్లు విశాఖలో ప్రారంభించడం అభినందనీయం, వీటికి అనుసంధానంగా చాలా కంపెనీలు ఉద్యోగ ఉపాధి కల్పన గురించి రాబోతున్నాయి అని అదే విధంగా వెనకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీ ఎత్తున లభిస్తాయని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి నుండి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. మరియు స్పెషల్ డిఎస్సీ ప్రకటించినందుకు, పోలీస్ శాఖలో 11639 పోస్టులు భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని డీజీపీకి ఆదేశాలు ఇచ్చిన నారా లోకేష్‌కి ధన్యవాదాలు, జగన్ ఐదు సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగులు ఉద్యమాలకే పరిమితం అయ్యారు అని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ యాత అన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టిన జగన్‌ను చిత్తుగా 11 సీట్లుకు పరిమితం చేసి ఓడించాం. డీఎస్సీలో మూగ, చవిటి, కంటి చూపు ఇబ్బంది ఉన్నవారికి, మెంటల్లి రిటార్డేషన్, ఇంటెలెక్చువల్ డిజేబులిటీ, స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబులిటీ మరియు ఆటిజం ఇబ్బందులతో ఉన్నవారికి పాఠాలు బోధించడానికి స్పెషల్ డిఎస్సి 2018లో నారా చంద్రబాబు నాయుడు 860 స్పెషల్ డిఎస్సి పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ తరువాత జగన్ ఐదు సంవత్సరాల కాలంలో నిరుద్యోగులు ఆవేదనతోటే మగ్గిపోయి నిరాహార దీక్షలతో నిరసనలమయం అయ్యారు. ఈ విషయాలను గమనించిన నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారు. ఇటీవల ఆయన విశాఖకి వచ్చినప్పుడు స్పెషల్ డిఎస్ ఇవ్వాలని కోరిన దానికి వెంటనే ఆయన స్పందించి, స్పెషల్ డిఎస్సికి సంబంధించి 2025 నవంబర్లో టెట్ నిర్వహిస్తామని, 2026 జనవరిలో స్పెషల్ డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి, మార్చ్ నెలలో పరీక్షలు నిర్వహిస్తామని లోకేష్ తెలియజేయడం మా అందరికీ ఆనందంగా ఉంది. ఉత్తరాంధ్ర ప్రజల తరపున ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున లోకేష్ బాబుకి మరియు సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతాభినందనలు పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నాం.

# "ఆదర్శ మహిళా పురస్కారం" అందుకున్న రేబాల గీతారెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు మరియు అఖిల భారత అవయవ, శరీర దాతల సంఘం ఆధ్వర్యంలో టౌనుహాలు ఏ.సి నందు సావిత్రి బాయి పూలే వర్ధంతి, మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు ఆదర్శ మహిళా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరుకు చెందిన ఆధ్యాత్మిక గాయకురాలు, సేవకురాలు బి.రాజేశ్వరి చేస్తున్న కృషిని అభినందిస్తూ సంస్థ ఛైర్ పర్సన్ డాక్టర్ జి.సీతామహాలక్ష్మి, జి.ఎస్.టి. అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ సి. హెచ్.ఉషా కిరణ్ చేతుల మీదుగా మీసాల వజ్రమ్మను శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, మాల, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ బాషా, ఎస్.వి.రమేష్ బాబు, నిర్వాహకులు మురళీమోహన్ రాజు, చీదరాల చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమా చార్వి శ్రీ జన్మదిన వేడుకలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ప్రగతి చారిటీస్ నందు సోమచార్వి శ్రీ రెండవ జన్మ దినోత్సవం సందర్భంగా ప్రగతి చారిటబుల్ అనాథ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ అందించడం జరిగింది.

ట్రస్ట్ మేనేజర్ సుభాష్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రముఖ సూక్ష్మ చిత్రకారుడు తెలుగు పండిట్ సోమా పద్మా రత్నం మనమరాలు తెలియజేసోమాచార్యశ్రీ పుట్టినరోజు కార్య క్రమంలో అమ్మ జోష్నా నాన్న నరేన్ నానమ్మ పద్మ అత్తమ్మ డాక్టర్ శ్రీజ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎల్లవేళలా మాస్టర్ ఆశీస్సులు నిండుగా ఉండాలని దీవించారు.

# రక్షణ తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

**- రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ - జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన - ఈ బృహత్తర ప్రాజెక్టు ఏర్పాటుతో భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యం బలోపేతమవుతుందని వ్యాఖ్య - మత్స్యకారులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని లోకేష్ భరోసా**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రాన్ని రక్షణ తయారీ, సముద్ర సాంకేతిక రంగాల్లో దేశంలోనే ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. గురువారం నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ప్రపంచంలోనే గొప్ప పరిశ్రమను తమ రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. తన యువగళం పాదయాత్ర సమయంలో ప్రాంత మత్స్యకారులకు, వారి పిల్లలకు భవిష్యత్తుకు అండగా ఉంటామని హామీ ఇచ్చాను అని, ఆ హామీని నిలబెట్టుకుంటూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు చెప్పారు. దేశ రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరికరాల తయారీలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆటోనమస్ మారిటైమ్ సిస్టమ్స్, అన్‌మ్యాన్డ్ సర్ఫేస్ వెసల్స్, ఆధునిక సముద్ర సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి జరగనుందని తెలిపారు. ఈ కంపెనీతో తనకు ఒక బలమైన అనుబంధం ఉందని చెప్పారు. రాష్ట్రానికి వచ్చిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, భారత స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సముద్ర సాంకేతికతలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలకనుంది. తీర ప్రాంత భద్రత మరియు పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తూ, మత్స్యకార రంగం మరియు పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఈ కేంద్రం ఒక గొప్ప ఊతంగా నిలవనుందని లోకేష్ అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు వెయ్యి మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడనున్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర యువతకు అధునాతన సాంకేతిక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భారత దేశం సువిశాలమైన సముద్ర తీర ప్రాంతాన్ని కలిగి ఉందని, అందులో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని మంత్రి చెప్పారు. సముద్ర తీర ప్రాంతాలను ఆధునిక పరిశ్రమల కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తోందన్నారు. లక్షలాది కుటుంబాలు రాష్ట్రంలో సముద్ర తీరంపై ఆధారపడి జీవిస్తున్నాయని, అందుకనే గౌరవ ముఖ్యమంత్రి ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రంగం, మత్స్యకార రంగాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దీని ద్వారా మత్స్యకారుల జీవన స్థితిగతులు మారనున్నట్లు చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో 25 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని, 1250 మేకనైజ్డ్ బోట్లు నిలుపుకునేలా, 41 వేల టన్నుల చేపల నిల్వ సామర్థ్యంతో ఈ ఫిషింగ్ హార్బర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు ఈ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని మంత్రి నారా లోకేష్ మత్స్యకారుల్లో భరోసా నింపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధితో పాటు ఇలాంటి పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా తీర ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట పడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో బ్లూ ఎకానమీ, సముద్ర పరిశ్రమలు మరియు ఆధునిక సాంకేతిక 5 రంగాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో ప్రపంచంలో అద్భుతమైన ఇండస్ట్రీని జువ్వలదిన్నెలో ఏర్పాటుచేయడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నే వేదికగా ప్రపంచంలోనే మొట్టమొదటి సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ఇక్కడి డ్రోన్లను ఉపయోగించి సముద్రంలోని ఏ ప్రాంతంలో ఎక్కువ మత్స్యసంపద ఉందో కూడా తెలుసుకోవచ్చన్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారుల కూడా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు వెయ్యిమందికి మరో రెండేళ్లలో ఈ ఇండస్ట్రీ ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉపాధి కోసం వలసలు వెళ్లనక్కరలేదని, మన సొంత ఊర్లోనే ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు, యువనేత నారా లోకేష్ కృషితో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ రక్షణరంగానికి సంబంధించిన పరిశ్రమను జువ్వలదిన్నెలో నెలకొల్పడం నెల్లూరుజిల్లాకు ఒక కానుక అన్నారు. ప్రపంచంలోని మొట్టమొదటిసారిగా భారత రక్షణ రంగం, సాగర్ డిఫెన్స్ కంపెనీ కలిసి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో అతిపెద్ద పరిశ్రమను జువ్వలదిన్నె హర్బర్ కేంద్రంగా నెలకొల్పడం ఈ ప్రాంతవాసుల అదృష్టంగా చెప్పారు. అమరజీవి పొట్టి శ్రీరాములు మెమెరియల్ సెంటర్‌గా జువ్వలదిన్నెలో నారా లోకేష్ పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మత్స్యకార గ్రామాలకు బ్రిడ్జిలు, రహదారులు, తుఫాను బిల్డింగ్‌లన్నీ కూడా నారా లోకేష్ హయాంలోనే నిర్మించినట్లు గుర్తుచేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు వలన మత్స్యకారులకు ఎంతో మేలు చేకూరుతుందని బీద రవిచంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానం మేరకు పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటుతో కావలి కనకపట్టణంగా మారుతుందన్నారు. నారా లోకేష్ దూరదృష్టితో అనేక పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతుందన్నారు. అటు రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ ప్రాజెక్టు, ఇటు జువ్వలదిన్నె హార్బర్ కేంద్రంగా సాగర్ డిఫెన్సీ పరిశ్రమ, ఇంకా మరెన్నో నూతన పరిశ్రమలు కావలి సమీపంలో ఏర్పాటుకావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా చెప్పారు. ఇందుకు కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కావలి ప్రజలు ఎప్పటికీ రుణపడి వుంటారన్నారు. మత్స్యకారులకు సేవ చేసే భాగ్యం తనకు లభించడం చాలా ఆనందంగా వుందన్నారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్‌హార్బర్‌ను తాను నిర్మించానని, తన హయాంలోనే అనేక పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు కావడం మనసుకు సంతృప్తిగా ఉందన్నారు. ఈ పరిశ్రమ మత్స్యకారులకు భరోసాగా నిలుస్తుందని, దీనిని మనమంతా మనస్ఫూర్తిగా స్వాగతించి, సహకారం అందించాలన్నారు. ఇది ఒక పారిశ్రామికవాడగా అభివృద్ధి కానుందన్నారు. సాగర్ డిఫెన్స్‌లో కావలి పట్టణ యువతకు, సమీప గ్రామాల యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నారా లోకేష్‌ను కోరారు. తొలుత నెల్లూరుజిల్లా బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప వద్ద మంత్రి నారా లోకేష్‌కు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కృష్ణారెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్‌ను చూసేందుకు పెద్దఎత్తున విచ్చేసిన కార్యకర్తలు..అందరికి లోకేష్ అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఎమ్మెల్యేలు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, సాగర్ డిఫెన్స్ కంపెనీ చైర్మన్ నికుంజ్, సీఈఓ ఆర్ కే బి సింగ్, సౌరబ్ పాటిల్, దయానంద్, సునీల్, ఏపీ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సీఈవో అభిషేక్ కుమార్, పలువురు ప్రముఖులు, కంపెనీ ప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అనంత వేంకటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాలు

**- రామానుజుల అన్నమాచార్య - 12 ఆల్వార్ల విగ్రహాలు ఏర్పాటు**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** శ్రీ అనంత వేం కటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాలు గురువారం నుంచి ఈనెల 14 తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్నట్లు ఆలయ ధర్మకర్తలు చిల్లా శ్రీనివాస్ రెడ్డి పివిఆర్ సురేష్‌లు తెలియజేశారు. గురువారం హోటల్ మేఘాలయ సమావేశ మంది రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ విజయనగరం జిల్లా గంట్యాడ మండలం, ఎగువ కొండపర్తి ప్రాంతంలో సముద్ర మట్టానికి 3333 అడుగులు ఎత్తున అనంతగిరి వైకుంఠ శిఖరంపై నిర్మించిన శ్రీ అనంత వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణ వ్యవస్థాపక ధర్మకర్తలుగా కర్రి సముద్రారెడ్డి (సాగర్), శ్రీవిద్య దంపతులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆగమ శిల్ప శాస్త్ర నిపుణులు చామర్తి బాలభాస్కరన్ స్థపతి 2022 ఏప్రిల్ 7న చామర్తి శ్రీధరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్మాణ శంకుస్థాపన జరిగిందన్నారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని దర్శన అనుభూతిని ఇచ్చేలా, తాటిపూడి జలాశయం పక్కన అనంతగిరి శిఖరంపై నిర్మాణమవుతున్న పుణ్యక్షేత్రం విశాఖ, అరకు మార్గంలో కాశీపట్నం నుంచి 36 మలుపులు, 18 కి.మీ ఘాట్ రోడ్ తిరుమల మార్గాన్ని గుర్తు చేసే విధంగా ఉంటుందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తుల కోసం సదుపాయాలు కల్పించడానికి అర్చక నిలయం, ధర్మసత్రం, భోజనశాల, కేశఖండనశాల, ప్రసాదశాల, గోశాల, కళ్యాణమండపం, వీఐపీ కాటేజ్, గార్డెన్, పార్కింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. దేవాలయ రెండవ వార్షికోత్సవాలు ఈ గురువారం నుంచి ఈనెల 14 శనివారం వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఉన్నత అధికారులు హాజరవుతారన్నారు. ఈనెల 14న ఉదయం 9:06 గంటలకు ఉత్తరాషాఢ నక్షత్రయుత మేష లగ్నంలో ప్రధాన రాజగోపుర ప్రతిష్ట, పన్నిద్రాళ్వార్ రామానుజ విగ్రహా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. గురువారం ఉదయం దేవాలయంలో వెంకటేశ్వర స్వామికి విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, హోమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సాయంత్రం 5:45 కు అంకురార్పణ, జలాధివాసం, పవళింపుసేవ దైవిక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 13 శుక్రవారం ఉదయం 6 కు 108 లీటర్ల పాలతో విశేష క్షీరాభిషేకం, వాస్తు పూజ, ధాన్యాధివాసం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5:45 మండలారాధనలు, బలిహరణం పూజలు నిర్వహిస్తామన్నారు. 14న ఉదయం 6 గంటలకు గర్తన్యాసం, శాంతిహోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల ఆరు నిమిషాలకు రాజగోపుర కలశ యంత్ర ప్రతిష్ట, విగ్రహావిష్కరణ, పూర్ణాహుతి, చక్రస్నానం, ద్వారప్రవేశం. సాయంత్రం ఐదు గంటలకు వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం, ప్రముఖులకు సత్కారములు నిర్వహిస్తామన్నారు. వేదిక నాయకత్వంలో చామర్తి సత్య శ్రీధరాచార్య, శ్రీ దామర్తి శ్రీనివాసాచార్య ఆచార్యత్వం సారథ్యంలో 16 మంది వైష్ణవ వేదపండితులు పాంచరాత్రాగమ శాస్త్రప్రకారం త్రయాహ్నిక దీక్షతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ధవలేశు కుమార్, ప్రముఖ ఆర్టిస్ట్ వ్యాకరణం భరద్వాజ్, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు. వెబ్‌సైట్: www.vykuntagiri.org, +91 7981748268 ఫోన్ నెంబర్కు సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు వెంకటరమణ సురేష్, వెంకట్ రాజు, భరద్వాజ్, ధవలేష్ కుమార్ పాల్గొన్నారు.

# హైవేల వెంట వేసైడ్ అమెనిటీస్‌కు పెట్టుబడిదారుల ఆసక్తి

**- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల - జిల్లా కలెక్టర్ ప్రతిపాదనకు అనుగుణంగా పశు భీమా యోజన పథకం నిధులు పెంపు**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో రోడ్డు మరియు హైవే మార్గాల వెంట ప్రయాణికులకు అవసరమైన ఆధునిక సౌకర్యా లను కల్పించే వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటుకు పెట్టుబడిదారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండవ రోజు సమావేశంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడు తూ.. జిల్లాలో వేసైడ్ అమెనిటీస్ ఏర్పాటు చేయడానికి పెట్టుబడి దారుల నుంచి గణనీయమైన ఆసక్తి వ్యక్తమవుతోందని తెలిపారు. రోడ్డు పక్కన, ముఖ్యంగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల వెంబడి ఈ వేసైడ్ సౌకర్యాల నిర్మాణానికి భూములను కొనుగోలు చేయాలని కొంతమంది పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారని, ఇప్పటికే కొన్ని అనుకూల స్థలాలను కూడా గుర్తించినట్లు ఆయన వివరించారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రయాణికులకు సౌకర్యంగా ఫుడ్ కోర్టులు, పెట్రోల్ బంకులు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. అదనంగా ప్రజలకు వినోదాన్ని అందించే విధంగా ఫన్ పార్క్ ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ఉందని తెలిపారు.

అయితే ప్రస్తుతం ఈ ప్రాజెక్టుల్లో వసతి గదులు ఏర్పాటు చేసే ప్రణాళిక లేదని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా ప్రాసెస్ చేయాలా, లేక ఆంధ్రప్రదేశ్ టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా ప్రాసెస్ చేయాలా అన్న దానిపై కలెక్టర్ ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పశు భీమా యోజన పథకం కింద జిల్లాకు కేటాయించిన నిధులను రూ.11 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచాలని జిల్లా కలెక్టర్ కోరగా, వెంటనే ముఖ్యమంత్రి ఆ ప్రతిపాదనను ఆమోదిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు.

# గృహ అవసరాల గ్యాస్ సరఫరాకు సంబంధించి వదంతులు నమ్మవద్దు

**- జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**

**తిరుపతి, (రాజధాని వార్తలు):** ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరత విషయం లో ఎలాంటి వదంతులు నమ్మవద్దని జిల్లాలో తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలి పారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలతో గ్యాస్ నిల్వలపై జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరతకు ఎలాంటి వదంతులు నమ్మవద్దని తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా అందరికీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. గృహ అవస రాలతో పాటు వసతి గృహాలకు తగినంత గ్యాస్ సరఫరా ఉం డేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు, డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఒక ముగింపు, మరో ఆరంభం!

'రాజ్యాంగ విలువలను విశ్వసించే వాజపేయి నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీతో నేను పొత్తు పెట్టుకున్నాను. లౌకికవాద నేతగా, ఓట్ల కైవసం చేసుకునేందుకై హిందువులు-ముస్లింల మధ్య విభేదాలు, వైషమ్యాలు సృష్టించేందుకు ప్రయత్నించే నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీతో కలవలేను'... ఇవి, 2013 జూన్‌లో బీజేపీతో తెగతెంపులు చేసుకున్న సందర్భంలో నితీశ్‌కుమార్ ఉద్ఘాటనలు. 'నా రాజకీయ జీవితం మొదలయినప్పుడు బిహార్ శాసన వ్యవస్థ ఉభయ సభలలోను, పార్లమెంటు ఉభయ సభలలోను సభ్యుడుగా కావాలని ప్రగాఢంగా కోరుకునేవాణ్ణి'... ఇవి, 2026 మార్చిలో రాజ్యసభకు పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నానని ప్రకటించిన సందర్భంలో నితీశ్ చెప్పిన మాటలు! భారత రాజకీయాలలో పదమూడు సంవత్సరాలు ఒక సుదీర్ఘకాలం. ఒక దశాబ్దం క్రితం మోదీకి దీటైన ప్రత్యర్థిగా ప్రఖ్యాతుడై ఆ తరువాత క్రమంగా ఆ స్థానం నుంచి దిగజారుతూ చివరకు ఇప్పుడు మార్గదర్శక్ మండల్ వంటి 'వృద్ధాశ్రమం'లోకి నెట్టివేతకు గురవుతోన్న నేత నితీశ్‌కుమార్. కాలం నిర్దయగా తెచ్చిన ఈ మార్పు మోదీ కేంద్రిత రాజకీయ విశ్వంలో అసహజమైనదేమీ కాదు. నితీశ్‌కుమార్ విద్యాధిక రాజకీయవేత్త. ఇంజనీరింగ్ పట్టభద్రుడైన ఆయన 2005లో బిహార్ ముఖ్యమంత్రిగా రెండోసారి పదవీ ప్రమాణం చేశారు. బిహార్‌ను ఆ రోజుల్లో భారత దేశ రాజకీయ భ్రష్టత్వానికి చిహ్నంగా పరిగణించేవారు. ఎన్నో ప్రతికూలతలను అధిగమిస్తూ రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన నితీశ్, ఆ రాష్ట్ర రాజకీయాలను పునరావిష్కరించారు. అంతకంటే ముఖ్యంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకై ఆయన తనను తాను అనేకసార్లు ప్రభావవంతంగా పునరావిష్కరించుకున్నారు! సమకాలీన భారతదేశంలో నితీశ్‌కుమార్ వలే తరచూ భిన్న పార్టీలతో జట్టు కడుతూ అధికారాన్ని నిలబెట్టుకున్న రాజకీయవేత్త మరొకరు లేరు. ఉన్నా, వారి సంఖ్య చాలా తక్కువ అని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ఆయన రాజకీయ కసరత్తులు అపూర్వమైనవి. నితీశ్ తాజా రాజకీయ ప్రస్థానం ఆ అసాధారణ రాజకీయాలకు అంతిమంగా స్వస్తి వాక్యం పలికింది. ఇప్పుడు నితీశ్ పాట్నా అధికార నడవాలకు చాలా దూరంగా ఢిల్లీలోని పార్లమెంటుకు వెళ్లనున్నారు. రెండు దశాబ్దాల పాటు బిహార్ రాజకీయాలను నిర్దేశించిన ఘటనా ఘటన సమర్థుడు నితీశ్‌కుమార్. అయినా ఇప్పుడు ఆయన పాట్నాను వీడి న్యూఢిల్లీకి వెళ్లిపోక తప్పడం లేదు. బిహార్ నుంచి ఆయన నిష్క్రమణ లోగుట్టు ఏమైనప్పటికీ పాలక కూటమిలో అధికార సమతుల్యత నిర్ణయాత్మకంగా మారిపోయింది. మోదీ హయాంలో మాత్రమే ఇటువంటి మార్పులుచోటు చేసుకోవడం పరిపాటి. బిహార్‌లో అధికారాన్ని సంపూర్ణంగా స్వాధీనం చేసుకోవడమనేది భారతీయ జనతా పార్టీకి చాలా కాలంగా సాధించలేని లక్ష్యంగా ఉండిపోయింది. జాతీయ స్థాయిలో అధికారాన్ని వరుసగా గెలుచుకుంటున్నప్పటికీ బిహార్‌లో మాత్రం అధికార కైవసం ఒక అసంపూర్ణ లక్ష్య సాధనగా మిగిలిపోయింది. రాజకీయాలు 'మండలీకరణ' అయిన నేపథ్యంలో అగ్రకులాల పార్టీ అనే ముద్ర నుంచి బీజేపీ బయట పడలేకపోవడం వల్లే బిహార్‌లో బీజేపీకి అధికారం దక్కడం అసాధ్యమైపోయింది. వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి ముఖ్యమంత్రిగా నితీశ్ ఇతోధిక కృషి చేశారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ బిహార్‌లో నిలదొక్కుకునేందుకూ బాగా తోడ్పడ్డారు. సుపరిపాలనను అందించడం ద్వారా తన పార్టీ సామాజిక పునాదులను పటిష్ఠ పరచుకోవడంలో సఫలమయ్యారు. ఒక ప్రాంతీయ నాయకుడిగా ఆయనకు లభించిన ప్రజాదరణ, గౌరవ ప్రతిపత్తులు బిహార్‌లో బీజేపీ ఎదుగుదలను ఒక విధంగా కట్టడి చేశాయని చెప్పవచ్చు. అయితే రోజులన్నీ నితీశ్‌కు అనుకూలంగా లేవు. అసెంబ్లీ లేదా లోక్‌సభకు ఎన్నికలు జరిగిన ప్రతిసారీ బిహార్‌లో బీజేపీకి లభించిన ఓట్ల, సీట్ల సంఖ్య పెరుగుదల విస్మరించలేని రాజకీయ వాస్తవంగా స్థిరపడింది. ఒకప్పుడు నితీశకుమార్ నాయకత్వంలోని జనతాదళ్ (యునైటెడ్)కు జూనియర్ భాగస్వామిగా ఉన్న బీజేపీ క్రమంగా ఎన్డీఏలో ఒక శక్తిమంతమైన పార్టీగా ప్రభవించింది. 2020 శాసనసభా ఎన్నికలలో జనతాదళ్(యు) కంటే ఎక్కువ సీట్లు బీజేపీ గెలుచుకున్నది. ఈ విజయం బిహార్‌లో ఆ పార్టీకి ఒక మేలు మలుపు. నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. బిహార్‌లో తమ పార్టీ సొంత కాళ్లపై నిలబడి అధికారాన్ని స్వాధీనం చేసుకోవాలనేది బీజేపీ జాతీయ నాయకత్వ దీర్ఘకాలిక లక్ష్యం. కనుకనే జనతాదళ్ (యు) కంటే తమకు ఎక్కువ సీట్లు లభించినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడం రాజకీయంగా తమకు శ్రేయస్కరం కాదని బీజేపీ నాయకత్వం గుర్తించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలలో ఆయనకు అపారమైన పలుకుబడి ఉన్నది. ఇప్పుడు నితీశ్‌ను గౌరవప్రదంగా రాజ్యసభకు పంపించడం ద్వారా బీజేపీ ఏకకాలంలో రెండు లక్ష్యాలను సాధించింది. బిహార్ అధికార వ్యవస్థల్లో తన సంపూర్ణ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవడంలో సఫలమయింది. ప్రత్యక్ష ఘర్షణ, ఆకస్మిక విచ్ఛిన్నం తదితర గజిబిజి రాజకీయ పరిస్థితులు తలెత్తవలసిన అవసరం లేకుండానే తన ప్రాబల్యాన్ని సంపూర్ణంగా నెలకొల్పుకోగలిగింది. బిహార్‌లో బీజేపీ చాణక్యాన్ని ఒక మృదువైన రాజకీయ తిరుగుబాటుగా అభివర్ణించవచ్చు. భారత రాజకీయాలలో ఇటువంటి ఎత్తుగడలు కొత్తవేమీ కావు. వ్యూహాత్మక ఉపయుక్తతను కోల్పోయిన నాయకులు గౌరవప్రదంగా క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించేందుకు అవకాశాలను కల్పించడం ఒక సంప్రదాయంగా వస్తోంది. గవర్నర్లుగా లేదా పార్లమెంటరీ పదవులలో నియమితులు కావడం జరుగుతోంది.

# నైట్ షెల్టర్ల నిర్వహణలో లోపాలను సరిదిద్దండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నైట్ షెల్టర్లలో నిరాశ్రయులకు కల్పించే అన్ని వసతులు అందేలా చూడాలని నిర్వాహకులకు, వారికి అందించే సదుపాయాల్లో లోపాలు లేకుండా చూడాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన సౌత్ జోన్ పరిధిలోని టిఎస్ఆర్ కాంప్లెక్స్‌లో ఉన్న నైట్ షెల్టర్ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నైట్ షెల్టర్‌లో ఎంతమంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారని, వారికి కల్పించే వసతులు, భోజనం, వారికి అందించే సేవలు, దాతల వివరాలు మొదలైన వాటిపై కమిషనర్ ఆరా తీశారు. అనంతరం నైట్ షెల్టర్‌లో ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడుతూ వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. జీవీఎంసీ ప్రతిష్టాత్మకంగా నిరాశ్రయుల కొరకు నైట్ షెల్టర్లను నిర్వహిస్తుందని, వాటి నిర్వహణలో ఎక్కడ లోపాలు లేకుండా చూడాలని, నిరాశ్రయులకు అన్ని వసతులతో పాటు భోజనం, పడక తదితర సేవలను అందించేలా పర్యవేక్షణ జరపాలని జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడుకు కమిషనర్ ఆదేశించారు. తదుపరి నైట్ షెల్టర్‌లోని ఉన్న బి.సత్యవతి అనే మహిళ విశాలాక్షి నగర్‌లో శ్రీ వాసవి రిటైర్మెంట్ హోమ్స్ & ఓల్డ్ ఏజ్ హోమ్‌లో కేర్ టేకర్‌గా విధులు విధులు నిర్వహించానని, ఆ నిర్వహకులు నాకు ఎటువంటి జీతభత్యాలు లేకుండా నన్ను అక్కడి నుంచి తరిమేసారని అందుకే ఈ నైట్ సెంటర్లో ఆశ్రయం పొందుతున్నానని తగు న్యాయం చేయాలని కమిషనర్‌కు తెలుపగా, కమిషనర్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి, శ్రీ వాసవి రిటైర్మెంట్ హోమ్స్ నిర్వాహకులు ఆమె జీతం ఎందుకు ఇవ్వలేదని పర్యవేక్షణ చేసి విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌కు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి ద్వారా సంప్రదించి ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజిని ను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు వెల్ఫేర్, శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సాఫీస్ వద్ద 'రాయుడు గారి తాలూకా' ప్రభంజనం

## - రెండో వారంలోకి అడుగు పెట్టిన చిన్న సినిమా పెద్ద హిట్

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తెలుగు చిత్ర పరిశ్రమలో కథాబలం ఉన్న చిన్న సినిమాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారని 'రాయుడు గారి తాలూకా' చిత్రం మరోసారి నిరూపించింది. ఉలిశెట్టి మూవీస్ బ్యానర్‌పై శ్రీనివాస్ ఉలిశెట్టి, సత్య ఈషా జంటగా నటించిన ఈ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుని, నేడు విజయవంతంగా రెండవ వారంలోకి అడుగు పెట్టింది. సినిమా విజయవంతంగా రెండో వారంలోకి ప్రవేశించిన సందర్భంగా చిత్ర యూనిట్ విశాఖపట్నంలోని వెంకటేశ్వర థియేటర్‌లో సందడి చేసింది. హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి మరియు ఇతర నటీనటులు ప్రేక్షకులతో కలిసి సినిమాను వీక్షించారు. థియేటర్ వద్ద ప్రేక్షకులనుండి లభిస్తున్న విశేష స్పందనను చూసి చిత్ర బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి మాట్లాడుతూ "మా కష్టానికి ప్రేక్షకులు గొప్ప ప్రతిఫలాన్ని ఇచ్చారు. నేను మాట్లాడటం కంటే, సినిమా చూసి బయటకు వస్తున్న ప్రేక్షకుల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందం, వారి చప్పట్లే మా అసలైన సక్సెస్. రెండో వారంలో కూడా థియేటర్లు హౌస్ ఫుల్ కావడం చాలా గర్వంగా ఉంది" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

**సాంకేతిక నైపుణ్యం - నటీనటుల ప్రతిభ**

దర్శకుడు కొర్రపాటి నవీన్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు అంచనాలకు మించి ఉండటంతో థియేటర్లు కేరింతలతో హోరెత్తుతున్నాయి. నగేష్ గౌరేష్ అందించిన నేపథ్య సంగీతం సస్పెన్స్ సీన్లను ఎలివేట్ చేయగా, గౌతమ్ విజువల్స్ సినిమాకు రిచ్ లుక్ ఇచ్చాయి. పలాసా రామారావు, అమ్మరాజు, రమణ రెడ్డి, రవి శెట్టి, పైడిరాజు, నాగరాజు, శ్రీహరి, సుమన్, కిట్టయ్య, ఆర్కే నాయుడు, ఫణి స్వామి, సృజన తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. సూర్య మాటలు, సంజన మేకప్, సంజు మాస్టర్ కొరియోగ్రఫీ సినిమాకు అదనపు బలాన్ని చేకూర్చాయి. ప్రముఖులు సైతం ఇదొక 'ఫుల్ సస్పెన్స్ ప్యాక్డ్ ఎంటర్టైనర్' అని ప్రశంసలు కురిపిస్తుండటంతో, ఈ వీకెండ్‌లో వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# గిరిజన మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు జీవనోపాధి కార్యక్రమాలు : ఐటీడిఏ పీఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం ఐ.టి.డి.ఏ పరిధిలోని 351 మంది గిరిజన మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 175.50 లక్షల ఆర్థిక సహాయంతో జీవనోపాధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఐటీడిఏ ఇంచార్జి ప్రాజెక్ట్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్టీ మహిళా అభ్యర్థులకు స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ టు ట్రైబల్ సబ్ స్కీమ్ క్రింద ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్ కో-ఆపరేటివ్ ఫైనాన్సు కార్పొరేషన్ లిమిటెడ్, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) సమన్వయంతో గిరిజన లబ్దిదారులకు జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వివరించారు. తద్వారా ఒక్కొక్క గిరిజన మహిళా లబ్దిదారుకి గరిష్టంగా 50 వేల రూపాయలు సబ్సిడీ నిధులు ఇవ్వడమే కాకుండా యూనిట్ విలువలో మిగిలిన మొత్తానికి సెర్ప్ ఉన్నతి పథకం నిధులు జోడించి 56 రకాల జీవనోపాధుల కార్యక్రమాల అమలుకు ఋణ సౌకర్యం మంజూరుపై సెర్ప్ సీఈఓ విధి విధానాలను జారీ చేశారని తెలిపారు. అందులో భాగంగా పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం మండలాల వారీగా యూనిట్లు కేటాయింపు చేసినట్లు చెప్పారు. బలిజిపేటలో 4, గరుగుబిల్లిలో 4, గుమ్మలక్ష్మీపురంలో 77, జియ్యమ్మవలసలో 21, కురుపాంలో 56, కొమరాడలో 35, మక్కువలో 21, పాచిపెంటలో 42, పార్వతీపురంలో 24, సాలూరులో 63, సీతానగరంలో 4 వెరసి 351 మంది లబ్ధిదారులకి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కావున గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఎస్టీ మహిళా అభ్యర్థులు ఈ జీవనోపాధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనిట్ల వివరాలు, విధివిధానాల సమగ్ర సమాచారం కొరకు సంబంధిత మండల ఏపీఎంలు లేదా సీసీలను సంప్రదించాలని కోరారు. పార్వతీపురం నందు పాలక ప్రకాశరావు, జూనియర్ సహాయకులు, ఐ.టి.డి.ఏ., పార్వతీపురం, సెల్ ఫోన్ నెం. 83098 23132 వారిని సంప్రదించవలసినదిగా పీఓ ఆ ప్రకటనలో వివరించారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్



**అల్లవరం, (రాజధాని వార్తలు):** హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్.పి.వి) వాక్సిన్‌తో స్త్రీలలో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చునని డాక్టర్ సూర్య నాగేష్ అన్నారు. అల్లవరం మండలం బెండమూర్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం హెచ్‌పీవీ టీకా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, వైస్ ఎంపీపీ ముత్యాల రామకృష్ణ, బెండమూర్లంక గ్రామ సర్పంచ్ బర్రె సీతారత్నం, కొమరిగిరిపట్నం గ్రామ సర్పంచ్ ఆర్ విజయలక్ష్మిలు టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీహెచ్‌సి వైద్యాధికారి డా.సూర్య నాగేష్ మాట్లాడుతూ స్త్రీలలో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను హెచ్‌పివి వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చునని 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్య త్తులో గర్భాసయ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడవచ్చునన్నారు. బాలికలకు, వారి తల్లిదండ్రులకు సర్వైకల్ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.ఎల్.వి. రంగనాధ్, స్టాఫ్ నర్స్ ప్రసన్న కుమారి, ఫార్మసిస్ట్ పుష్ప సత్య, ల్యాబ్ టెక్నీషియన్ స్వామి, హెల్త్ అసిస్టెంట్లు వినయ్, ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటుకు ముందుకు రావాలి : ఎమ్మెల్యే



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రజల వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట మఠం సెంటర్ రామాలయం వద్ద రైతులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చల్లటి త్రాగునీరు, మజ్జిగను అందించడం అభినదనీయమన్నారు. అంతకు ముందు సామర్లకోట చేరుకున్న ఎమ్మెల్యే చినరాజప్ప మఠం సెంటర్‌లో గల రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంధుగుల మణికుమారి, పార్టీ పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, గౌరవధ్యక్షులు అడబాల కుమారస్వామి, వాణిజ్య విభాగం కన్వీనర్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, భీమేశ్వరాలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, నాయకులు పైణ్ణి శ్రీనివాస్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, నిమ్మకాయల కిరణ్, పిల్లాడి సత్యవతి, తాతపూడి కృష్ణ బాబు, కాపవరపు కుమార్, పడాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్చాలి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా "బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా గవర్నమెంట్ పాఠశాలల్లో చేర్పించాలని" కోరుతూ గురువారం సాయంత్రం ఆటో క్యాంపెనింగ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దాపురం మున్సిపల్ కమిష నర్ కె శ్రీకాంత్ రెడ్డి, విద్య శాఖ డివైఈవో ఈ ప్రభాకర్ శర్మ పాల్గొన్నారు. దీనిలో ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతను, విద్యాశాఖ పథకాలను ప్రజలందరికీ వివరించారు. తప్పనిసరిగా బడి ఈడు కలిగిన పిల్లలనందరినీ పెద్దాపురం పట్టణ పరిధిలో నివసిస్తున్న తల్లిదండ్రులందరూ మీకు సమీపంలో ఉన్న గవర్నమెంట్ పాఠశాలలోనే తప్పనిసరిగా చేర్పించి బిడ్డలు బంగారం భవిష్యత్తులో ఎదుగేందుకు కృషి చేయాలని కోరారు.

# వరుణ్ తో ఎంగేజ్మెంట్ అందుకే క్యాన్సిల్ చేసుకున్నా – త్రిష



వెండితెరపై దశాబ్దాలుగా నటిస్తున్న స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ మరోసారి వార్తల్లో నిలిచారు. చెన్నైలో జరిగిన ఒక ప్రముఖ నిర్మాత కుమారుడి రిసెప్షన్‌లో నటుడు విజయ్‌తో కలిసి ఆమె కనిపించడం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. అయితే ఈ గాసిప్స్ పక్కన పెడితే, త్రిష తన జీవితంలో తీసుకున్న వ్యక్తిగత నిర్ణయాలు ఆమెకు సినిమాపై ఉన్న అంకితభావాన్ని చాటిచెబుతున్నాయి. ప్రేమ, పెళ్లి కంటే తన వృత్తికే ప్రాధాన్యతనిస్తూ ఆమె తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల గురించి ఇప్పుడు అందరూ ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**పెళ్లి ఆగిపోయినా పర్లేదు.. సినిమానే ముఖ్యం:**

త్రిష వ్యక్తిగత జీవితం గురించి చర్చ వస్తే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె గతంలో రద్దు చేసుకున్న నిశ్చితార్థం. 2015లో వ్యాపారవేత్త వరుణ్ మనియన్‌తో ఆమెకు నిశ్చితార్థం జరిగినప్పటికీ, పెళ్లి పీటల దాకా వెళ్లకుండానే అది ఆగిపోయింది. దీనిపై ఒక ఇంటర్వ్యూలో త్రిష చాలా స్పష్టంగా మాట్లాడారు. తను పెళ్లి చేసుకోబోయే వ్యక్తి సినిమాలకు స్వస్తి చెప్పాలని కండిషన్ పెట్టాడని, అందుకే తాను ఆ పెళ్లి కంటే సినిమాలకే ఓటు వేశానని ధైర్యంగా చెప్పారు. "సినిమాలకు కాదు, నా ఎంగేజ్‌మెంట్‌కే ఫుల్ స్టాప్ పెట్టాను" అని ఆమె చెప్పిన మాటలు ఆమెలోని వృత్తి ప్రేమని చాటుతాయి.


**విజయ్‌తో రిసెప్షన్‌కు రాక.. నెట్టింట వైరల్ అవుతున్న ఫోటోలు:**

ఇటీవల మార్చి 5న చెన్నైలో జరిగిన నిర్మాత కల్పతి ఎస్. సురేష్ కుమారుడి వివాహ రిసెప్షన్‌లో త్రిష సందడి చేశారు. ఈ వేదికపైకి నటుడు విజయ్‌తో కలిసి ఆమె రావడం ఒక్కసారిగా అందరు ఆమె వైపు మాట్లాడేలా చేసింది. గతంలో వీరిద్దరూ కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించారు. అయితే విజయ్ వ్యక్తిగత జీవితం గురించి ఇటీవల వస్తున్న రకరకాల వార్తల నేపథ్యంలో, త్రిష ఆయనతో కలిసి ఇలా ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్ మధ్య చర్చకు దారితీసింది. ఈ విజువల్స్ ఆన్‌లైన్‌లో విపరీతంగా వైరల్ అవుతూ, కొత్త ఊహాగానాలకు తావిస్తున్నాయి.

**చివరి శ్వాస వరకు నటిస్తూనే ఉంటా:**

ఇక సాధారణంగా హీరోయిన్లకు కెరీర్ స్పాన్ తక్కువగా ఉంటుందని అంటుంటారు. కానీ త్రిష మాత్రం రెండు దశాబ్దాలుగా స్టార్‌గా వెలుగుతూ ఆ మాటను తప్పు అని నిరూపిస్తున్నారు. "నా చివరి శ్వాస వరకు నేను నటిస్తూనే ఉండాలన్నదే నా కోరిక" అని ఆమె చెప్పడం సినిమా పట్ల ఆమెకు ఉన్న అమితమైన ఇష్టాన్ని తెలియజేస్తుంది. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఎన్ని రూమర్లు వచ్చినా తన పనిపైనే దృష్టి పెట్టడం త్రిష స్టైల్. అందుకే ఆమె నేటి తరం నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తూ, తన కెరీర్‌ను సక్సెస్ ఫుల్ గా ముందుకు తీసుకెళ్తున్నారు. ఇక త్రిష అంటే కేవలం అందం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం కూడా అని ఆమె ప్రయాణం చూస్తే అర్థమవుతుంది. తన ఇష్టాలను కాదని చెప్పే బంధాల కంటే, తనను తాను నిరూపించుకునే కెరీరే మిన్న అని ఆమె నిరూపించారు.

# కోలీవుడ్ సీనియర్ స్టార్స్‌కి తనే హాట్ ఫేవరేట్ హీరో!



టాలీవుడ్ టు కోలీవుడ్ చిన్న సినిమాలు అద్భుత విజయాల్ని సొంతం చేసుకుంటున్నాయి. చిన్న బడ్జెట్‌తో అర్థవంతమైన, మనసుని హత్తుకునే కథలతో చేస్తున్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో బాక్సాఫీస్ వద్ద ఆయా సినిమాలు కాసుల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేస్తున్నాయి. తెలుగులో ఇటీవల విడుదలైన చిన్న చిత్రాలు భారీ స్థాయిలో వసూళ్లని రాబట్టడంతో పాటు విమర్శకుల ప్రశంసల్ని సైతం దక్కించుకోవడం తెలిసిందే. ప్రస్తుతం కోలీవుడ్‌లో రాధిక శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన మూవీ సంచలనం సృష్టిస్తోంది. తాయ్ కిళవి పేరుతో రూపొందిన ఈ సినిమా తమిళ నేటివిటీ నేపథ్యంలో పక్కా రూటెడ్ స్టోరీగా తెరకెక్కి అక్కడి ప్రేక్షకులతో పాటు తెలుగు, కర్ణాటక రాష్ట్రాల్లోనూ ఓ ఊపు ఊపేస్తోంది. ఈ సినిమా ఇంతగా హాట్ టాపిక్‌గా మారడానికి కారణం కీలక పాత్రలో నటించిన రాధిక శరత్‌కుమార్ నటన ఓ కారణం కాగా..దీన్ని హీరో శివకార్తికేయన్ నిర్మించడం మరో కారణం. ఫిబ్రవరి 27న విడుదలై బెస్ట్ రూరల్ డ్రామాగా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో నటించిన రాధిక వన్ మెన్ షోగా సినిమాని నడిపించిన తీరు, తాయ్ క్యారెక్టర్‌లో తను జీవితంచిన విధానం సినిమాని బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలబెట్టి ఆమెపై దక్షిణాది స్టార్స్ ప్రశంసలు కురిపించేలా చేస్తోంది. ఇప్పటికే బ్లాక్ బస్టర్ టాక్‌ని సొంతం చేసుకున్న ఈ సినిమా ఇప్పటి వరకు తమిళనాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకతో కలిపి భారీ వసూళ్లని రాబట్టింది. తమిళనాడులో రూ.44.95 కోట్లు, కర్ణాటకలో రూ. 3.88 కోట్లు, తెలుగు రాష్ట్రాల్లో రూ.52 లక్షలు (తమిళ వెర్షన్) రెస్ట్ ఆఫ్ ది ఇండియా రూ. 78 లక్షలు రాబట్టింది. టోటల్ వరల్డ్ వైడ్ కలెక్షన్స్ రూ.60.01 కోట్లు. ఈ సినిమాతో శివకార్తికేయన్ ఎంతో మందికి హాట్ ఫేవరేట్ అయిపోయాడు. రాధిక నటించిన ఈ సినిమా తమిళనాట విజయదుందుభి మోగిస్తూ కలెక్షన్‌ల దుమ్ముదులుపుతోంది. ఇంత మంచి సినిమా తీసినందుకు శివకార్తికేయన్‌ని అంతా అభినందిస్తున్నారు. దీంతో కోలీవుడ్‌లో సీనియర్ స్టార్లతో పాటు క్రేజీ స్టార్లకు శివ కార్తికేయన్ హాట్ ఫేవరేట్‌గా మారిపోయాడు. సీనియర్ స్టార్స్ అతన్ని ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని అభినందిస్తున్న తీరు అందరిని ఆకట్టుకుంటోంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన సందర్భంగా హీరో శివకార్తికేయన్ టీమ్ అందరికి నాన్ వెజ్ పార్టీ ఇచ్చాడు. ఈ సందర్భంగా తానే దగ్గరుండి చూసుకున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవల పరాశక్తి మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన శివ కార్తికేయన్ ప్రస్తుతం కమల్ హాసన్ నిర్మాణంలో నిర్మిస్తున్న సేయోన్‌లో నటిస్తున్నాడు. పక్కా రూటెడ్ స్టోరీగా డివోషనల్ టచ్‌తో సాగే ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. సుబ్రహ్మణ్య స్వామి అంశలో పుట్టిన ఓ యువకుడి నేపథ్యంలో సాగే యాక్షన్ అండ్ డివోషనల్ డ్రామాగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. శివ కార్తికేయన్ మేకోవర్, క్యారెక్టర్‌ని డిజైన్ చేసిన తీరు సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఇటీవలే శివకార్తికేయన్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ ఆకట్టుకుంది.

# ఉస్తాద్ హంగామా హైదరాబాద్‌లోనే..



పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్ అంటేనే ఒక హై వోల్టేజ్ వైబ్రేషన్. వీరిద్దరూ కలిసి చేసిన 'గబ్బర్ సింగ్' అప్పట్లో బాక్సాఫీస్‌ను ఎలా షేక్ చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ అదే మ్యాజిక్‌ను రిపీట్ చేయడానికి సిద్ధమవుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం ప్రమోషన్ల విషయంలో స్పీడ్ పెంచింది. ఈ సినిమాకు సంబంధించిన అత్యంత కీలకమైన ప్రీ–రిలీజ్ వేడుకను ఈ నెల 15వ తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి గ్రాండ్‌గా నిర్వహించబోతున్నారు. ఇందుకు హైదరాబాద్‌లోని యుసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్ వేదిక కానుంది. సాధారణంగా పవన్ కళ్యాణ్ ఈవెంట్ అంటే అభిమానుల తాకిడి ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందుకే మేకర్స్ యుసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌ను ఎంచుకున్నారు. ఈ వేడుకకు పవర్ స్టార్ స్వయంగా హాజరవుతుండటంతో పాటు సినిమాలోని ప్రధాన నటీనటులు సాంకేతిక నిపుణులు కూడా రానున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక ఈవెంట్‌లా కాకుండా, మెగా అభిమానులకు ఒక భారీ పండగలా ఉండేలా భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఈ గ్రౌండ్స్‌లో స్టేజ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా నుండి ఇటీవల విడుదలైన సాంగ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన ఎనర్జిటిక్ మ్యూజిక్‌కు ఈ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్ చేసే ప్రసంగం తోడైతే ఇక అంచనాలు మామూలుగా ఉండవు. హరీష్ శంకర్ పవన్‌ను ఈ సినిమాలో ఒక పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా చూపిస్తూనే, ఆయన అసలు సిసలైన మాస్ యాటిట్యూడ్‌ను ఎలా ఎలివేట్ చేశారో ఈ వేడుకలో మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. సినిమా రిలీజ్‌కు ముందు ఫ్యాన్స్‌లో పూనకాలు తెప్పించేలా ఒక స్పెషల్ ట్రైలర్‌ను కూడా ఇక్కడే విడుదల చేసే ఆలోచనలో టీమ్ ఉంది. నిజానికి చాలా కాలం తర్వాత పవన్ కంప్లీట్ ఎనర్జీతో కనిపిస్తున్న సినిమా కావడంతో డిస్ట్రిబ్యూటర్లలో కూడా పోటీ నెలకొంది. ఈ ఈవెంట్ ద్వారా సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచి, బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి ఓపెనింగ్స్ రాబట్టాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో నగరంలోని అభిమానులతో పాటు ఇతర ప్రాంతాల నుండి కూడా వేల సంఖ్యలో మెగా ఫ్యాన్స్ తరలివచ్చే అవకాశం ఉంది. భద్రతా పరంగా కూడా పోలీస్ గ్రౌండ్స్ కావడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈవెంట్ సక్సెస్ అవుతుందని భావిస్తున్నారు. మార్చి 19న ఉగాది కానుకగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. ఇప్పటికే సెన్సార్ పూర్తి చేసుకుని 'క్లీన్ మాస్ ఎంటర్‌టైనర్' అనిపించుకున్న ఉస్తాద్, థియేటర్లలో ఎటువంటి విధ్వంసం సృష్టిస్తుందో చూడాలి.

# చరణ్ ఒపీనియన్ ఏంటి? ఎప్పటికీ యూజ్ చేయరా?



సినీ ఇండస్ట్రీలో నట వారసుడిగా కెరీర్‌ను ప్రారంభించడం అంత ఈజీ విషయం కాదు. ముఖ్యంగా తండ్రి పెద్ద స్టార్ అయితే, అభిమానుల అంచనాలు మరింత పెరుగుతాయి. మొదటి సినిమా నుంచి ప్రతి స్టెప్ పై కూడా అందరి అబ్జర్వేషన్ ఉంటుంది. చిన్న తప్పు జరిగినా ట్రోల్స్ మొదలవుతాయి. అయితే అలాంటి ఒత్తిడిని ఎదుర్కొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరోల్లో ఒకరు రామ్ చరణ్. మెగాస్టార్ చిరంజీవి నట వారసుడిగా ఆయన ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. చిరుత సినిమాతో హీరోగా పరిచయమైన రామ్ చరణ్.. తక్కువ సమయంలో స్టార్ హీరోగా ఎదిగారు. అభిమానులు ఆయనకు మెగా పవర్ స్టార్ అనే ట్యాగ్ ఇచ్చారు. ఆ ట్యాగ్‌తోనే ఆయన కెరీర్ ముందుకు సాగింది. ఆ తర్వాత ఆర్ఆర్ఆర్ సినిమాతో చరణ్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. వరల్డ్ వైడ్‌గా ఆ సినిమా సక్సెస్ కావడంతో ఆయనను గ్లోబల్ స్టార్ అని అంతా పిలవడం ప్రారంభించారు. అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రముఖులు కూడా అదే ట్యాగ్ ఉపయోగించడం మొదలు పెట్టారు. దీంతో మెగా పవర్ స్టార్ నుంచి గ్లోబల్ స్టార్‌గా చరణ్ ఇమేజ్ మారింది. కానీ గత ఏడాది నుంచి మళ్లీ పరిస్థితి మారిపోయిందని చెప్పాలి. ప్రస్తుతం చరణ్ నటిస్తున్న పెద్ది మూవీకి సంబంధించిన ఫస్ట్ పోస్టర్ గత ఏడాది రిలీజ్ అవ్వగా.. అందులో హీరోను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ గానే పేర్కొన్నారు మేకర్స్. దీంతో గ్లోబల్ స్టార్ ట్యాగ్‌ను పక్కన పెట్టినట్టేనా అనే చర్చ ఇండస్ట్రీలో అప్పుడే మొదలైంది. అది ఒక్క పోస్టర్ తోనే ఆగిపోలేదు. ఆ తర్వాత పెద్ది మూవీ టీమ్ నుంచి వచ్చిన అన్ని అప్డేట్స్‌లో కూడా మెగా పవర్ స్టార్ ట్యాగ్ మాత్రమే కనిపించింది. ఆ మార్పు వెనుక అనేక కారణాలు ఉన్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. అభిమానుల ఫీడ్ బ్యాక్‌ను చరణ్ సీరియస్‌గా తీసుకున్నారని టాక్ వచ్చింది. అందుకే పాత ట్యాగ్‌ను కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో గేమ్ ఛేంజర్ మూవీ రిజల్ట్ వల్ల ఆ నిర్ణయానికి ఒక కారణమై ఉండొచ్చని కొందరు అభిప్రాయపడ్డారు. ఆ సినిమా దారుణంగా నిరాశపరిచిన విషయం తెలిసిందే.. దీంతో ఇకపై చరణ్ ముందు పూర్తిగా మెగా పవర్ స్టార్ ట్యాగ్ మాత్రమే కనిపించనుందా అంటూ నెటిజన్లు ఇప్పుడు డిస్కస్ చేసుకుంటున్నారు. కెరీర్ ప్రారంభం నుంచి వచ్చిన ట్యాగ్ కావడంతో అభిమానులకు కూడా అదే దగ్గరగా అనిపిస్తుందని అంటున్నారు. అదే సమయంలో భవిష్యత్తులో చరణ్ నటించే సినిమాలు గ్లోబల్ మార్కెట్లలో భారీ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటే, అప్పుడు మళ్లీ గ్లోబల్ స్టార్ ట్యాగ్ వాడొచ్చేమోనని కామెంట్లు పెడుతున్నారు. కానీ అప్పటి వరకు మెగా పవర్ స్టార్‌గానే రామ్ చరణ్ కొనసాగుతారా? లేక మళ్లీ కొత్త ట్యాగ్‌తో ముందుకు వస్తారా? అనేది వేచి చూడాలి.

# అమోఘమైన జ్ఞాపక శక్తిని పెంచే అవధానం



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలం లోని మర్రివలస ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులలో ఉన్న జ్ఞాపకశక్తిని పెంచేందుకు అవధానం అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకల చంద్రరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చందర్రావు మాట్లాడుతూ 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతిరోజు కొంత సమయం కేటాయించి, కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో జ్ఞాపక శక్తిని పెంపొందించవచ్చు అని, గతంలో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంపై తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అవధానం కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన దిలీప్, గాయత్రీలను ప్రధానోపాధ్యాయులు చందర్రావు అభినందించారు.

# 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకలు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఈ నెల 16వ తేదీన తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని మహారాజా అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సాంబశివరావు పేర్కొన్నారు. ఈ రోజు కోటలో గల తన కార్యాలయంలో సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములును నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. గురుప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు పొట్టి శ్రీరాములు గురించి అవగాహన కల్పించడమే గాక కళాశాల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నామని విజేతలకు 16వ తేదీన బహుమతి ప్రదానం ఉంటుందని అన్నారు. 16వ తేదీ ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మోతీమహల్‌లో ఏర్పాటు చేసే కార్యక్రమంలో సాంస్కృతిక ఉత్సవం కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆ రోజున జరిగే కార్యక్రమంలో సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త కన్నయ్య పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సలహాదారు ఎ శ్రీనివాసరావు, కళాశాల తెలుగు విభాగపు అధిపతి డాక్టర్ ఎన్ సూర్యకాంతి, ఎన్ ఎస్ ఎస్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జి.చంద్రశేఖర రావు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు సి హెచ్ చిన్నంనాయుడు, డాక్టర్ పి ఎన్ బి శర్మ, డాక్టర్ ఎస్ వై విష్ణు, తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు జి విజయభాస్కర్, సిహెచ్ చేతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల శ్రేయస్సు కోరుతున్న ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది

## - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - సర్వే పూర్తి కాని, ఇనాం భూములు సాగు చేస్తున్న 586 మంది రైతులకు లబ్ధి




**విజయనగరం/అమరావతి, (రాజధాని వార్తలు):** అన్నదాత సుఖీభవ అంటూ ప్రతీ రైతన్న శ్రేయస్సు కోరుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, ప్రతీ రైతన్నకు అండగా నిలుస్తోందని, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ కలిపి ఏడాదికి ఒక్కో రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని మంత్రి పేర్కొన్నారు. నేటికి రెండు విడతల్లో 14 వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం 6 వేల 309.44 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గుర్తు చేసారు. ఇప్పుడు మరో విడత శుక్రవారం అనగా, 13 మార్చ్ 2026 నాడు రైతుల ఖాతాలో మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని, కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే విజయనగరం జిల్లాలోని నాలుగు మండలాల్లో మొత్తం 586 మంది రైతులు, సుమారు 323.13 ఎకరాల సర్వే పూర్తి కానీ మరియు ఇనాం భూములను సాగు చేస్తున్నట్లు గుర్తించి, వారికి కూడా అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని మంత్రి పేర్కొన్నారు. జామి మండలం తాండ్రంగి గ్రామంలోని 37 మంది రైతులు సాగు చేస్తున్న 27.1 ఎకరాలు, గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామంలో 61 మంది రైతులు సాగు చేస్తున్న 50.19 ఎకరాలు, సంతకవిటి మండలంలోని యం.యస్.ఆర్.పురంలో 172 మంది రైతులు సాగు చేస్తున్న 141.32 ఎకరాలు & గొల్లలవలస గ్రామంలో 303 మంది రైతులు, సాగు చేస్తున్న 99.65 ఎకరాలు, దత్తిరాజేరు మండలం భూపాలరాజపురం గ్రామంలో 13 మంది రైతులు సాగు చేస్తున్న 4.87 ఎకరాలకు సంబంధించిన భూములకు సైతం పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇది రైతన్నలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని మంత్రి స్పష్టం చేసారు.

# శ్రీశ్రీశ్రీ ఎల్లమాంబ అమ్మవారి అన్న సమారాధనలో సిరమ్మ





**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంలోని సంగీత కళాశాల ధరి, రంజనీ థియేటర్ ఎదురుగా వెంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి మహోత్సవాల్లో భాగంగా గురువారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ ఎల్లమాంబా సేవా సంఘం కమిటీ సభ్యులు ప్రసాద్, రమణ, సత్తిబాబుల ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు, ఆలయ పూజారి సిరమ్మకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారును సిరమ్మ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి సిరమ్మకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్న భారీ అన్న సమారాధనలో సిరమ్మ పాల్గొని, తన చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్



**మక్కువ, (రాజధాని వార్తలు):** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ఆధ్వర్యంలో నేడు హెచ్ పి వి వ్యాక్సిన్‌లను 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలలోపు బాలికలకు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నుంచి ముందస్తు జాగ్రత్త భాగంగా రక్షణ కోసం ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని వైద్యాధికారి తెలియజేశారు. బాలికలందరూ కూడా ఈ వ్యాక్సిన్ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సాయి తేజ ఎల్ శివాజీ నాయుడు మరియు సిహెచ్ఓ మరియు ఫార్మసిస్టు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్‌తో క్యాన్సర్ నుండి దీర్ఘకాలిక రక్షణ





**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ రామనాథరావు డిప్యూటీ డైరెక్టర్ (ఎన్ వి బి డి సి పి), వైద్య ఆరోగ్య శాఖ, విజయవాడ వారి చేతుల మీదుగా డాక్టర్ తేజస్విని మరియు డాక్టర్ జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ ముఖ ద్వార కేన్సర్‌ను నివారించే హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ వ్యాధి నివారణ టీకా ఉచితంగా వేయడం జరిగింది. హెచ్ పి వి వ్యాక్సిన్ హ్యూమన్ పాపిల్లోమా వైరస్ టీకా అనేది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మరియు ఇతర హెచ్ పి వి-సంబంధిత క్యాన్సర్లను నిరోధించే ఒక సురక్షితమైన మరియు ప్రభావవంతమైన టీకా. ఇది హెచ్‌పివి వైరస్ 16 మరియు 18 రకాలతో పాటు 6 మరియు 11 రకాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుండి కూడా రక్షణ కల్పిస్తుంది. ఉచిత టీకా కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం 14 ఏళ్ళ బాలికలకు ఉచితంగా అందించే కార్యక్రమం అని తెలిపారు. 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలలోపు బాలికలకు ఈ టీకా వేయించడం జరుగుతుంది అని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా వ్యాక్సిన్‌ను పొందవచ్చు అని తెలిపారు. హెచ్‌పివి వ్యాక్సిన్ వలన గర్భాశయ క్యాన్సర్‌ను 90% కంటే ఎక్కువగా అరికట్టవచ్చు అని, క్యాన్సర్‌కు కారణమయ్యే వైరస్ సోకకముందే టీకా వేయించడం వల్ల ఎక్కువ ప్రయోజనంతో పాటుగా దీర్ఘకాలిక రక్షణ లభిస్తుందని, టీకా వేసిన ప్రదేశంలో నొప్పి, వాపు, ఎరుపుదనం, దురద, తేలికపాటి జ్వరం లేదా తలనొప్పి ఉండవచ్చు అని తెలిపారు. భయపడాల్సిన పనిలేదని, ఇది పూర్తిగా సురక్షితమైనది మరియు 160కి పైగా దేశాల్లో అందుబాటులో ఉందని, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ రామనాథరావుతో పాటు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, వైద్యులు తేజస్విని, జుబేర్ అహ్మద్, డిపిఎమ్ఓ ముని సుబ్బరామిరెడ్డి, సబ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్‌లు, అర్హులైన బాలికలు, స్థానిక నాయకులు పుష్పనాథం, నవాబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# సీతంలో ముగిసిన త్రీ డి ప్రింటింగ్ కార్యశాల




**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు "త్రీ డి ప్రింటింగ్" అనే అంశంపై ఆరు రోజుల పాటు జరిగిన కార్యశాల విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యశాలలో శిక్షకుడిగా డాక్టర్ షేక్ సుర్జాన్ గత ఆరు రోజులుగా విద్యార్థులకు త్రీ డి ప్రింటింగ్ సాంకేతికత యొక్క మెళుకువలను అత్యంత ఆసక్తికరంగా నేర్పించారు. విడిభాగాల రూపకల్పన, పొరల వారీ నిర్మాణ పద్ధతులు, త్రీ డి మోడలింగ్ నుండి ప్రత్యక్ష నమూనా తయారీ వరకు విద్యార్థులు ఆచరణాత్మకంగా నేర్చుకున్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, త్రీ డి ప్రింటింగ్ నేటి తయారీ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని, ఈ వర్క్‌షాప్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఆధునిక డిజైన్ మరియు ఉత్పత్తి నైపుణ్యాలతో సన్నద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వి. రామమూర్తి ఈ కార్యశాల యొక్క ప్రాముఖ్యతను మరియు ఆధునిక పరిశ్రమలో త్రీ డి ప్రింటింగ్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. మెకానికల్ విభాగాధిపతి సి.హెచ్.వెంకటలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థులు త్రీ డి ప్రింటింగ్ ప్రక్రియను అర్థం చేసుకోవడమే కాకుండా, విడిభాగాల చిత్రీకరణ మరియు భాగాల సమీకరణపై పట్టు సాధించడం ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యశాల నిర్వహణలో సహకరించిన అధ్యాపకులను మరియు విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యశాల విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ







**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట పాత చెక్పోస్ట్ సమీపంలోని ఆర్ సి ఎం హై స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ రేణిగుంట జంక్షన్ అధ్యక్షుడు లైన్ జూలియన్ రాజు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా శ్రద్ధగా పరీక్ష రాయాలని సూచించారు. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకొని రావాలని కోరారు.

పదో తరగతి పరీక్షలను తొలి మెట్టుగా భావించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ రాజేంద్రన్, కోటేశ్వరరావు, ఉపా ధ్యాయులు శౌరి, చిన్నయ్య పాల్గొన్నారు.

**RAJADHANI CLASSIFIEDS Ad. Call**
**9440662699, rajadhanivartalu.com**

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎస్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఏపీలో మైనింగ్ ఆదాయం 27 శాతం వృద్ధి: ముకేశ్ కుమార్ మీనా

## - రూ.4,000 కోట్ల లక్ష్యానికి చేరువలో వసూళ్లు
## - ఎన్ఓసీల జారీ వేగవంతం చేయాలని కలెక్టర్లకు సూచన



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఆంధ్రప్రదేశ్‌లో మైనింగ్ ఆదాయం 27 శాతం వృద్ధి సాధించిందని గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. గురువారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మైనింగ్ రంగం స్థిరంగా అభివృద్ధి దిశగా సాగుతోందని పేర్కొన్నారు. మైనింగ్ రంగానికి సంబంధించిన (గ్రాస్ వ్యాల్యూయాడెడ్) కూడా 15.74 శాతం వృద్ధి సాధించిందని, గతేడాది రూ.29,344 కోట్లుగా ఉన్నది ఈ ఏడాది రూ. 33,956 కోట్లకు పెరిగిందని వివరించారు ఈ ఆర్థిక సంవత్సరానికి మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా రూ.3,320 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి రూ.2,654 కోట్లు వసూలు చేసినట్లు మీనా తెలిపారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్, మెరిట్ అమౌంట్లు, సెక్యూ రిటీ డిపాజిట్లు వంటి పద్దులను కలుపుకుంటే మొత్తం రూ. 4,000 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.3,331 కోట్లు వసూలైనట్లు చెప్పారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం, ఎన్ఓసీల జారీపై కూడా సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. లక్ష్యంలో 80 శాతం కంటే తక్కువ ఆదాయం సాధించిన గుంటూరు (61%), వైఎస్సార్ కడప (64%), అన్నమయ్య (69%), చిత్తూరు (69%), నంద్యాల (73%), పల్నాడు (74%) జిల్లాల కలెక్టర్లు మైనింగ్ ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ మినరల్ పాలసీ-2025 కింద భవన నిర్మాణ సామగ్రి, గ్రానైట్ లీజులకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ఎన్ఓసీల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. మొత్తం 1,788 దరఖాస్తులు రాగా అందులో 1,125 ఇంకా క్లియర్ కావాల్సి ఉందని చెప్పారు. కలెక్టర్లు తరచుగా సమీక్షలు నిర్వహించి ఎన్ఓసీల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల్లో కనీసం 50 శాతం క్లియర్ చేసినా మూడు నెలల్లోనే దాదాపు రూ.100 కోట్ల ప్రీమియం ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. నిర్ణీత గడువులోగా అనుమతులు ఇవ్వ కపోతే స్వయంచాలకంగా ఆమోదం లభించేలా 'డీమ్డ్ ఎన్ఓసీ' విధానాన్ని తీసుకు రావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. కొత్త మైనింగ్ బ్లాకుల వేలం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం గురించి కూడా మీనా వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలోనే 10 మేజర్ మినరల్ బ్లాకులను విజయవంతంగా వేలం వేశామని, ఈ నెలాఖరుకు వాటి సంఖ్యను 20కు పెంచనున్నట్లు తెలిపారు. మైనింగ్ బ్లాకుల వేలంలో దేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ టాప్-4లో నిలిచిందని చెప్పారు. అయితే వేలానికి ముందు అవసరమైన భూముల వర్గీకరణ (ల్యాండ్ క్లాసిఫికేషన్) నివేదికలు పంపడంలో పల్నాడు, కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో జాప్యం జరుగుతోందని, రెండు వారాల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి నివేదికలు పంపాలని అధికారులను కోరారు. రాష్ట్రంలో ఎక్కడా ఇసుక కొరత రాకుండా చూడాలని, అక్రమ రవాణా మరియు అధిక ధరలకు అమ్మకాలను అరికట్టేందుకు సప్లై పాయింట్లు, చెక్ పోస్టుల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, (రాజధాని వార్తలు):** కందుకూరు పట్టణంలోని పెద్ద బజారులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో గురువారం ఉదయం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చలివేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సుహస్తాలతో మజ్జిగను పంపిణీ చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కందుకూరు వ్యాపారస్తులు చలివేంద్రాన్నీ ఏర్పాటు చేయడం పట్ల ఆయన ఆర్యవైశ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరిని కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# అభివృద్ధి సంక్షేమాలకు చిరునామా - కూటమి ప్రభుత్వ పాలన

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పేద ప్రజల గుండె చప్పుడు విని ప్రజావసరాలు తీర్చే పాలకుడని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో 60 వేల లీటర్ల కెపాసిటీతో 40 లక్షల రూపాయలు జల్ జీవన్ నిధులతో నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, 33 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాలలోనికి వచ్చిన తాను ప్రజా సమస్యల పరిష్కారమే ధేయంగా పని చేస్తున్నట్టు తెలిపారు. గత పాలకులు గ్రావెల్ తవ్వుకొని సొమ్ముచేసుకునే పనిలో పడి అభివృద్ధిని విస్మరించారనన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు తాగునీటి కొరత, శ్మశానాలు, రోడ్లు డ్రైన్లు లాంటి సమస్యలను తన దృష్టికి తెచ్చారని స్థానిక సమస్యలను తన దృష్టికి తెచ్చారని స్థానిక సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లి ఒక్క విడవలూరు మండలంలోనే 6 కోట్ల 75 లక్షలతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. విడవలూరు మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాల కోసం 2 కోట్ల 49 లక్షలతో 7 విలేజ్ హెల్త్ క్లినిక్స్ మంజూరయ్యాయని వాటిలో కొన్ని నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్ని పురోగతిలో వున్నాయన్నారు. 4 కోట్ల 26 లక్షల రూపాయలతో మండల వ్యాప్తంగా గ్రామాలలో రోడ్లు డ్రైన్లు నిర్మించుకున్నాం. విడవలూరు మండలలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం కోసం తమ ఎంపి లాడ్స్ ద్వారా 55 లక్షల అందించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలైన పెన్షన్ల పెంపు, ఏడాదికి ఉచితంగా 3 సిలెండర్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు తదితర పథకాల ద్వారా పేదలకు జరిగిన లబ్దిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వం అస్తవ్యస్త నిర్ణయాల కారణంగా పేదలకు ఇంటి స్థలాలు, పక్కా ఇళ్ళు మంజూరులో జాప్యం జరుగుతుందన్నారు. త్వరలో ప్రభత్వం కొత్త పెన్షన్లు మరియు పక్కా ఇళ్ల మంజూరు కార్యమాన్ని చేపడుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో 8 కోట్ల 50 లక్షలతో జరుగుతున్న బుచ్చి-ఊటుకూరు రోడ్డు నిర్మాణ పనులతో పాటు 3.5 కోట్లతో మంజూరై వున్న ఇనుమడుగు - ముదవర్తి, 1 కోటి రూపాయలతో వేగూర - పార్లపల్లి, మరో 1 కోటి రూపాయలతో విడవలూరు - తుమ్మల గుంట మరియు 60 లక్షలతో పొన్నపూడి - రామతీర్థం, 42 లక్షలతో వావిళ్ల రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. స్త్రీనిధి పథకంలో భాగంగా 120 మంది సభ్యులుగా వున్న రెండు పొదుపు సంఘాలకు మంజూరైన 1 కోటి 20 లక్షల చెక్కును ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మహిళలకు సంధించారు. అనంతరం స్థానిక గిరిజన కాలనీలో 9 వార్డు పంచాయతీ సభ్యురాలు గడ్డం రమణమ్మ ఇంటికి వెళ్లి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యకరంలో గ్రామీణ నీటి సంస్థ, పంచాయతీ రాజ్, ఎలక్ట్రిసిటీ తదితర శాఖలకు చెందిన మండల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

